# రేపటి ఉదయం

- - సుబ్బారావు దేవరకొండ; శ్రీనివాస్ ప్రభ

కాలపు గడియారం లోంచి జారిపోయే
ప్రతిక్షణాన్ని అనుభూతుల్లా ఒడిసిపట్టి
గుండెల్లో బంధించాలనుకున్నాను
తలచి తలచి మురిసిన జ్ఞాపకాల ఉద్వేగపు క్షణాలు
నన్ను గేలిచేస్తూ వెళ్ళి పోతునాయి.
నాచీకటి వెలుగులను ఎత్తుపల్లాలను
వీక్షించిన ఈ సంవత్సరం నన్ను ఒంటరిని చేసి
కాళ్ళాగని కాలపు అలలలో కొట్టుకుపోతోంది
ప్రపంచతీరాన్నిస్పృశిస్తూ మంచులా కరిగిపోతోంది.
కాలమైనా, కలైనా కరిగిపోవాల్సిందే !
గుండెలో గుర్తుగా మిగిలిపోవాల్సిందే!
పారిపోయిన కాలాన్ని పట్టలేనని తెలిసి
ఆశయ సాధన కోసం ఈ పుస్తకాన్ని
సరికొత్తగా ఆరంభిస్తాను
ఓ నిరాశా ఈ రాత్రి మాత్రమే నీది !
రేపటి ఉదయంలో ప్రతిక్షణం నాది!